నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
18 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# వైకాపా అవినీతి వల్లే ఏపిలో అభివృద్ధి లేదు

చిలకలూరిపేట బొప్పూడిలో తెదేపా, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్రమోదీ తన ప్రసంగాన్ని తెలుగులో మాట్లాడుతూ ప్రారంభించారు. 'నా ఆంధ్ర కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు' అంటూ ప్రారంభించారు. ఇదే సమయంలో సీనియర్ ఎన్టీఆర్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావులను స్మరించుకున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించిన ప్రధాని మోదీ.. ఆయన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. రాముడి, కృష్ణుడు పాత్రలో జీవించేవారని.. అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ రోజు అదే గుర్తొచ్చిందన్నారు. రైతులు, పేదల కోసం ఎన్టీఆర్ పోరాడారని, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో నాణెం విడుదల చేశామని చెప్పారు. దివంగత నేత, మాజీ ప్రధాని పీవీ సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న ఇచ్చామన్నారు. పీవీ నరసింహారావును కాంగ్రెస్ అవమానించిందని, ఎన్డీయే ప్రభుత్వం మాత్రం ఆయనను గౌరవించిందన్నారు.



- ప్రజాగళం సభకు ఉప్పెనలా తరలివచ్చిన ప్రజలు
- గంట వ్యవధిలో నిండిన 300 ఎకరాల సభా ప్రాంగణం
- జన జాతరను తలపించిన బొప్పూడి సభా ప్రాంగణం
- అభిమాన నేతల రాకతో మారుమోగిన సభా ప్రాంగణం
- అంచనాలకు మించి మూడు పార్టీల శ్రేణులు రాక
- చిలకలూరిపేట నుంచి సభా ప్రాంగణం వరకు ట్రాఫిక్ జాం
- కరతాళధ్వనులతో ప్రియతమ నేతలకు ప్రజల స్వాగతం
- ఆనందోత్సాహాలతో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల కేరింతలు
- బారికేడ్లు ఎక్కిన అభిమానులను దిగాల్సిందిగా కోరిన మోదీ
- వికసిత్ ఏపి మనందరి కల కావాలి: చంద్రబాబు
- రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు: పవన్‌కళ్యాణ్



సూర్యప్రతినిధి, ఒంగోలు

అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించాల్సింది రాష్ట్ర ప్రజలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉద్దేశించి పధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆదివారం చిలకలూరిపేట బొప్పూడిలో తెదేపా, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన సీఎం జగన్‌పై నిప్పులు చెరిగారు. జగన్ తనకెవరూ అడ్డులేరని భావిస్తున్నాడని, అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు పడగొట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. అవినీతి విషయంలో ఏపీ మంత్రులు పోటీ పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలను అధికారంలోకి తేవాలని కోరారు. ఏపీ ప్రజలు ఈ ఎన్నికల్లో రెండు సంకల్పాలు తీసుకోవాలని ఇందులో మొదటిది ఎన్డీయే సర్కారును మూడో సారి ఏర్పాటు

మిగతా 6,7లో

# ఎన్డీఏ కూటమిదే విజయం

**ప్రజాగళానికి పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు**

**చరిత్ర సృష్టించిన కూటమి బొప్పూడి సభ**

**వైసిపి నేతల్లో మొదలైన కలవరం**

**ఆరు మండలాల నుంచి వేలాదిగా తరలిన శ్రేణులు**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిదే విజయమని, విజయతీరాన్ని ఆపడం ఎవరికి సాధ్యం కాదని తెదేపా బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం బొప్పూడిలో నిర్వహించిన ప్రజా గళం సభకు పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మాట్లాడారు. అరాచక అసమర్థ దోపిడి దౌర్జన్య పాలనకు త్వరలో చరమగీతం పాడుతామన్నారు. ప్రజలందరూ దోపిడీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రం పునర్నిర్మాణం కోసం ప్రజలందరూ వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచకం విధ్వంసం తప్ప అభివృద్ధి లేకపోవడంతో ప్రజలు రామరాజ్యం కోసం పరితపిస్తున్నరన్నారు. దోపిడీ పాలన విముక్తే లక్ష్యం గా పని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తండోప తండాలుగా కదిలి వచ్చిన ప్రజలతో ప్రజాగళం సభ విజయవంతం కావడంతో వైసిపి నేతల్లో కలవరం మొదలైందన్నారు. ప్రజా గళం సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అశేష ప్రజానీకం రాకతో బొప్పూడి ప్రజాగళం సభ పోటెత్తిందన్నారు.



### కదిలిన తెలుగు తమ్ముళ్లు

బొప్పూడి సభకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా ఎత్తున తరలివెళ్లారు. బస్సులు కార్లు, ట్రాక్టర్లు ఆటోలు, ద్విచక్రవాహనాలలో తరలి వెళ్లడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోయింది. పర్చూరు, మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, చిన్నగంజాం కారంచేడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ వాహన శ్రేణితో ర్యాలీగా తరలివెళ్లారు.

## పది విద్యార్థులకు ప్యాట్స్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ తెలియజేశారు.జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ ఆర్థిక సహకారంతో చావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్, మెటీరియల్స్ అందజేశారు.ఈ సందర్భంగా సోమరౌతు అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు.జనసేన పార్టీ నాయకులు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి, సోమరౌతు బ్రహ్మం,పాఠశాల ఉపాధ్యా యులు శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులుగా అలా,యండ్రపాటి



రేపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్సార్ పార్టీ యూత్ వింగ్ పట్టణ,మండల అధ్యక్షులుగా ఆలా రాజ్ పాల్,యండ్రపాటి సుధీర్ లు నియామకం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ పదవులు అప్పగించినందుకు రాజ్యసభ సభ్యులు వెంకటరమణారావు, నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు చిత్రాలు ఒబేద్,మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా,లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థి విజయానికి తమ వంతు తాము నిరంతరం శ్రమిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## వచ్చే ప్రభుత్వమైనా హామీలు నెరవేర్చండి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామ ఎస్సీ ప్రజలకు సంబంధించి సమాధులు అధ్వాన స్థితిలో ఉన్నాయి రాబోయే ఈస్టర్ పండుగ కు ప్రజలందరూ వాటిని శుభ్రం చేసుకోవాలని చొప్పర సత్యనారాయణ తెలిపారు. అలాగే చనిపోయిన వారిని సమాధి చేయడానికి భూమి సరిపోవడం లేదు ఏ ప్రభుత్వం వచ్చినా ఏ అధికారులు మారిన మాకు న్యాయం జరగడం లేదు అందరూ కొనిస్తాం, చూద్దాం అంటున్నారే కానీ ఎవరో మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వ అయినా మా సమస్యను తీర్చాలని ఆయన తెలిపారు.

## లాజిక్‌లో ఎపిఇపిసెట్‌కు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక అంజయ్యరోడ్డులోని లాజిక్ అకాడమి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద విద్యార్థినీ విద్యార్థులు ఎపిఇఎపి సెట్‌కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పాలపర్తి విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తామన్నారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 21వ తేది నుండి ప్రారంభం అవుతాయని, అందివచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 24వ తేది లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 7207012758, 9985839758ను సంప్రదించాలన్నారు.

# అర కోరా వసతులు బాపట్ల ఏరియా వైద్యశాల









బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు అరకొర వస తులు ఆదివారం ప్యాడిసన్ పేట జగనన్న కాలనీలో తాతా శివయ్య వయసు 31 గౌడ సామాజిక వర్గం సెల్ఫీ వీడియో తీసుకొని మరి భార్య అత్త వేధింపులే కారణం అంటూ ఆత్మహత్యకు పాల్పడిన వైనం. దరివాద కొత్తపాలెం దొడ్ల మోహన్ రెడ్డి వయసు 18 కులం రెడ్డి అనుమానస్పద స్థితిలో మృతి చెందటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాపట్ల మండలం నందిరాజు తోట కందుల తులసి వయసు 23 భర్త పేరు గోపి. పనికి వెళ్లిన భర్త తులసి ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో మనస్థాపానికి గురై ఎలుకలు మందు తిని అమ్మ ఇంటికి వచ్చింది మెత్తగా ఉండటం గమనించి బాపట్ల ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు మెరుగైన వైద్యం కోసం గుంటూరు కోస్టల్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ అపోలోకి తరలించారు అక్కడ డాక్టర్లు పర్యవేక్షించి మరణించిందని చెప్పడంతో బాపట్ల ఏరియా వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తీసుకువచ్చారు. అప్పటికే రెండు కేసులు ఒకటి అనుమానస్పద, రెండు ఆత్మహత్య రెండు బాడీలు పోస్టుమార్టం రూంలో రెండు ఫ్రిడ్జ్ లో నిండి ఉండగా మూడో బాడీ రావటంతో ఫ్రిడ్జ్ లేక తులసి బంధువులకే చెప్పి అద్దె ఫ్రిడ్జ్ ఏర్పాటు చేశారు. హాస్పటల్ సిబ్బంది ఏర్పాటు చేయాల్సిన వసతులు బాధితులే ఏర్పరుచుకోవడం అది జిల్లా కేంద్రమైన బాపట్ల ఏరియా వైద్యశాలలో జరగటం సమీప బం ధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం రూమ్ ఇంచార్జ్ అవుట్ ర్సింగ్ సిబ్బంది ఒకరినే నియ మించడంతో ఆమె కూడా పొరుగురు నుంచి రావడం తో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం 4 వరకే సేవల ందిస్తున్న వైనం ఆ తరువాత వచ్చిన బాడీలను భద్రపరుచుటకు ఎంఎన్ఓ లను ఉపయోగిస్తున్నా వైనం.

## కాపు సామాజిక ద్రోహి ముద్రగడకు వేల్పూరి సూటి ప్రశ్న



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కాపు సామాజిక వర్గ ద్రోహి నిద్రగడ(ముద్రగడ)పద్మనాభం కు వేల్పూరు శ్రీనివాసరావు వేస్తున్న సూటి ప్రశ్న.ఆదివారం భట్టిప్రోలులో వేల్పూరి శ్రీనివాసరావు,సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2004 నుండి నిద్రలో ఉన్న నిద్రగడ,ఉప్మా కోసం చేసే డ్రామా దీక్షకు ప్రముఖ సంఘ సేవకులు పవన్ కళ్యాణ్ మద్దతు ఇవ్వలేదని,నిద్రమత్తులో ఉన్న పద్మనాభం పేర్కొనడం సిగ్గుచేటని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు.దేశంలో ఎన్టీఆర్, జయలలిత, ఎమ్ జి ఆర్,చిరంజీవి,పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో వారు కీలకపాత్ర పోషించారు.ఆ విషయం తెలియని నిద్రగడ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాసరావు పేర్కొన్నారు.సినిమా రంగం,రాజకీయ రంగాల్లో పవన్ కళ్యాణ్ నిజమ్కైన హీరో అని,నిద్రగడ పద్మనాభం బానిస నుండి కట్టు బానిస గా మారడంను కూడా హీరో గా పోల్చు కోవడం సిగ్గుచేటన్నారు. గత 40 సంవత్సరాల నుండి దొంగల ముఠా లో ఉన్న నీకు పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి ఉన్నదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు.30 ఏళ్లు జగన్ సిఎం అని చెప్పే నీకు,80 అసెంబ్లీ స్థానాలు పవన్ తీసుకోవాలని జగన్ డైరక్షన్ లో యాక్షన్ చేయడానికి నిద్రగడకు సిగ్గులేదు,అని నిరూపించుకున్నారని కాపు ఉద్యమ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితం అంతా ఉప్మా కోసం ఉద్యమాల పేరుతో డ్రామా చేసే వ్యక్తి నిద్రగడ ఒక్కడే అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ కన్నా వైయస్ రాజశేఖరరెడ్డి గొప్ప వాడు అని చెప్పడం ద్వారా,ముసుగు దొంగ ముద్రగడ అని రుజువు అయ్యిందని శ్రీనివాసరావు చెప్పారు.దేశంలో అత్యంత అవినీతి పరుడు వైయస్ రాజశేఖరరెడ్డి ని దేవుడు గా పేర్కొనడం వల్ల,వైయస్ జగన్ కు నీకు ఉన్న అక్రమ సంబంధం బట్టబయలు అయ్యిందని తెలిపారు.రాష్ట్ర రాజకీయాల్లో చీడపురుగు ముద్రగడ అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## పోలీసుల కవాతు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవా ంఛనీయ ఘటనలకు తావు లేకుండా పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బల గాలు కవాతు నిర్వహించాయి. ఆది వారం రూరల్ సీఐ టిఎక్స్ అజయ్ కుమార్, ఎస్సై బ్రహ్మనాయుడు నేతృ త్వంలో సెంట్రల్ ఆర్మడు రిజర్వ్ పోలీ సులు తిమ్మసముద్రం ఈదుమూడి ఉప్పుగుండూరు నాగులుప్పలపాడు గ్రామాలలో కవాతు చేపట్టారు.

## ప్రజాగళం బహిరంగ సభకు తరలి వెళ్లిన టిడిపి కార్యకర్తలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా చిలకలూరిపేట వద్ద ఆదివారం జరిగిన బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి ప్రజా గళం బహిరంగ సభకు టంగు టూరు మండలం నుండి భారీ సంఖ్య లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆది వారం తరలి వెళ్లారు. కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరేంజనేయ స్వామి, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో టంగు టూరు మండలం నుండి అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు మం డల టిడిపి అధ్యక్షులు కామని విజయ కుమార్ నాయకత్వంలో బయలుదేరి చిలకలూరిపేట వెళ్లారు. అలాగే మండలంలో నుండి బిజెపి జనసేన కార్యకర్తలు చిలకలూరిపేటలోని బొప్పూడి గ్రామంలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు పలు వాహనాలలో తరలి వెళ్లారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు అమిత ఉత్సాహంతో చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## అప్తా ఆధ్వర్యంలో చావలిలో మెగా మెడికల్ క్యాంప్



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే అప్తా(అమెరికన్ తెలుగు అసోసియేషన్)ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అప్తా అసోసియేషన్ సభ్యులు చవ్వాకుల కోటేష్ బాబు తెలియజేశారు.జిల్లా పరిషత్ హై స్కూల్ లో అప్తా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ గాజుల నందకిషోర్ సౌజన్యంతో ఆదివారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మరి ముఖ్యంగా చావలి గ్రామవాసి అయిన డాక్టర్ గాజులనంద కిషోర్ గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు చొరవ తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. రిటైర్డ్ ఉద్యోగి గాజుల కనక సుందర రావు మాట్లాడుతూ అప్తా వారి సౌజన్యంతో ఇటువంటి ఉచిత వైద్యశిబిరాలు జరగటం అభినందనీయ మన్నారు. నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ శనక్కాయల ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో దాదాపు పది మంది వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రోగులకు కావాల్సిన ఉచితముందులను డాక్టర్ రగతు సూర్య అందించినట్టు వివరించారు. కార్యక్రమంలో గాజుల వీరయ్య, గాజులు సాయి కృష్ణ, గాజుల శ్రీనివాసరావు,గాజుల చిన్న భాను,గాజుల విజయ సారథి,బుజ్జి, యక్కటి పాములు,వివాళేశ్వరరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు గాజుల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఉచితంగా మజ్జిగ అందజేశారు.

## జింకే, అన్నా, వెన్నను మర్యాదపూర్వకంగా కలిసిన చిన్న కోటేశ్వరరావు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మాజీ ఎంపిటీసీ సభ్యులు మంచికల చిన కోటేశ్వరరావు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పదవి వచ్చేందుకు సహకరించిన ఏపిఐఐసీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని, గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబుని, రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొండపాలెం ఎన్నికల వైకాపా పరిశీలకులు వెన్న హనుమారెడ్డిని వారి నివాసం నందు ఆదివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అక్కిదాసి ఏడు కొండలు, మాజీ జెడ్పిటిసి మెట్ట వెంకటరెడ్డి, సర్పంచ్లు పిన్నిక పిచ్చయ్య, తుమ్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పి అంజిరెడ్డి, వాకా మహేష్ రెడ్డి, ఎం శివారెడ్డి, ఏసెబు, జాన్ బాబు, స్టీఫెన్, గాయం శ్రీనివాస్ రెడ్డి, కట్ల రమణయ్య, జి చౌడేశ్వర్ రావు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## గ్రూపు-1 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు సమీపంలో గల రైజ్ కాలేజీ నందు ఆదివారం జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్1 పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ ఏ.నా గేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆది వారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 పరీక్ష నిర్వహించింది. అందులో భాగంగా మండలంలోని వల్లూరు సమీపంలో గల రైజ్ కాలేజీ నందు గ్రూప్-1 పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందు లు జరగకుండా పరీక్షలు సక్రంగా నిర్వహిం చేందుకు పోలీసులు ముందస్తు చెరువులో భాగంగా ప్రతి ఒక్క రిని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులలో పరీక్ష హాల్లోకి అనుమతించారు.

# 'అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ మేనిఫెస్టోలో చేర్చాలి'



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ మేనిఫెస్టోలో చేర్చాలని విద్యార్థి జేఏసీ డిమాండ్ చేశారు. నగరంలోని విద్యార్థి జేఏసీ కార్యాలయంలో సమావేశమై రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని బ్యాంకు యొక్క లక్ష్యాలు ఏ విధంగా అయితే ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీల్లో వెనుకబడిన విద్యార్థికి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తోపాటు పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయ డానికి అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. దేశానికి 75 సంవత్సరాలు వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువత ఉపాధి అవకాశాలు లేక వలసలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులకి రైతు సహకార బ్యాంకు ఉన్నట్టు అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంకు ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులు అన్ని కూడా ఈ బ్యాంకుకు మళ్లించడం ద్వారా అట్టడుగు వర్గాలకు కూడా న్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో బ్యాంక్ ఏర్పాటు చేసే విధంగా తెలుగుదేశం వైఎస్ఆర్ పార్టీ బిజెపి జనసేన కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టాలని విద్యార్థిచే సాధ్యనంలో నాయకుల్ని కలిసి డిమాండ్ చేస్తామని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మార్కు సూర్య కృష్ణ రాము అశోక్ రాజీవ్ రత్న రాజ్ పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత జగనన్నదే


### - ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేపించాలని కోరిన కేపీ నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రతి గడప -గడప కు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి జగనన్నదే అని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 19వార్డు కొత్తపల్లె గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఆదరించి ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జగనన్న ఆశీస్సులతో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సోషల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతలో పెరుగుతున్న గుండె జబ్బులు

### నిపుణుల తాజా హెచ్చరికలు



గుండె జబ్బులు వృద్ధాప్యంతో ముడిపడి ఉంటాయి అనేది పాత విషయం. ఇప్పుడు ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో ఎన్నో తేడాలు వచ్చాయి. దీంతోపాటు తీరిక లేకుండా గడపడం, పని ఒత్తిడి, ఆందోళన, ఊబకాయం వంటివి యువతలో గుండె జబ్బులకు కారణమవుతున్నాయి.

రక్తపోటు, గుండె జబ్బులు, ఇతర ప్రమాదకరమైన వ్యాధులు వయసు మళ్లిన వారికే వస్తాయని చాలా మంది భావిస్తారు. మలి వయసులో అవయవాల పనితీరు మందగించడం వల్ల వారికి వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ రోజుల్లో యువత కూడా ప్రమాదకరమైన, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. గుండె జబ్బులు వృద్ధాప్యంతో ముడిపడి ఉంటాయి అనేది పాత విషయం. ఇప్పుడు ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో ఎన్నో తేడాలు వచ్చాయి. దీంతోపాటు తీరిక లేకుండా గడపడం, పని ఒత్తిడి, ఆందోళన, ఊబకాయం వంటివి యువతలో గుండె జబ్బులకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా కోవిడ్ తరువాత ఇలాంటి అనారోగ్యాల బారిన పడుతున్న యువతీయువకుల సంఖ్య పెరుగుతోంది.

హార్ట్ ఫెయిల్యూర్ అనేది ఒక దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితి. గుండె శరీరంలోని అన్ని భాగాలకు తగినంత రక్తాన్ని సరఫరా చేయలేకపోవడాన్ని హార్ట్ ఫెయిల్యూర్ లేదా గుండె వైఫల్యం అంటారు. గుండె పనితీరు దెబ్బతింటే శరీర కణాలకు తగినంత రక్తం సరఫరా కాదు. దీంతో అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇవన్నీ గుండె వైఫల్యం లక్షణాలు. ధమనుల గోడలపై కొవ్వు నిల్వలు పెరగడం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడితో బాధపడేవారి లో కార్టిసోల్ హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది. దీని వల్ల కూడా గుండె పనితీరు దెబ్బతినే అవకాశం ఉంది.

గుండె జబ్బులకు కారణాలు.....

పొగతాగే అలవాటు ఉన్నవారు గుండె జబ్బులకు గురయ్యే ప్రమాదం ఎక్కువ. అధిక రక్తపోటు, డయాబెటిస్, కరోనరీ ఆర్టరీవ్యాధి, గుండె కవాటాలు దెబ్బతినడం వల్ల గుండె వైఫల్యం ఎదురవుతుంది. ఈ సమస్య ఉన్నవారు రోజువారీ పనులు కూడా సరిగ్గా చేసుకోలేరు. కొన్నిసార్లు ఇది ప్రాణాంతకంగా మారవచ్చు. గుండె వైఫల్యాన్ని సరిచేయడం కష్టం. గుండె రక్తసరఫరా వ్యవస్థ బలహీనపడితే, సమస్య క్రమంగా పెరుగుతుంది. హార్మోన్లు, ఇతర వ్యవస్థలతో కలిసి దీన్ని సరిచేయ డానికి శరీరం ప్రయత్నిస్తుంది. కానీ ఈ యంత్రాంగాలు విఫలమైతే ప్రాణాలకు ప్రమాదం వాటిల్లవచ్చు.

ఎలా గుర్తించాలి...?

గుండె వైఫల్యం నాలుగు దశల్లో ఎదురవుతుందని న్యూయార్క్ హార్ట్ అసోసియేషన్ వెల్లడించింది. ఒక్కో దశను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. ప్రారంభ దశలో జీవనశైలి, ఆహారపు అలవాట్లో మార్పులు చేసుకోవడం, మందులు తీసుకోవడం వల్ల సమస్యను నివారించవచ్చు. కానీ ఆ తరువాతి దశల్లో ఈ జాగ్రత్తలు పనిచేయవు. సమస్య తీవ్రమైతే సర్జరీ చేయడం, ట్రాన్స్ ప్లాంట్, డివైజ్ ఇంప్లాంటేషన్ వంటివి అవసరమవుతాయి.

చికిత్స ఉందా...?

ప్రస్తుతం దశలవారీగా గుండె వైఫల్యాన్ని నివారించేందుకు వివిధ పద్ధతులు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటి వల్ల సమస్య తీవ్రత తగ్గుతుంది. దీంతో సాధారణ జీవితం గడపవచ్చు. కానీ ఒక్కసారి వైఫల్యమైన గుండె ఇంతకుముందు మాదిరిగా పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేయదు. అందువల్ల ఈ సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స అందించాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునే అలవాట్లపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. ఆరోగ్యకరమైన బరువు, వ్యాయామాలు, పండ్లు, కూరగాయలను ఎక్కువగా తినడం, పొగ, మద్యపానం అలవాట్లు మానేయడం, ప్రతిరోజూ ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవడం, ఒత్తిడిని దూరం చేసుకోవడం... వంటివి గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. వీటిని ప్రతి ఒక్కరూ పాటించడం వల్ల గుండె వైఫల్యం, ఇతర గుండె సంబంధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

# ఏప్రిల్ 14న అంబేద్కర్, పూలే, జగ్జీవన్‌రావ్ జయంతి ఉత్సవాలు

### - చప్పిడి వెంగళరావు -



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 14వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఒంగోలు అంబేడ్కర్ భవనంలో జరుగు అంబేడ్కర్, పూలే, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల మేళాను జయ ప్రదం చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ భవన్‌లో ఆదివారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అంబేడ్కర్, పూలే, జగ్జీవన్ రామ్‌ల జయంతి వుత్సవాలను పురస్కరించుకొని , వుమ్మడి ప్రకాశం జిల్లా వైడ్ గా ఒంగోలు అంబేడ్కర్ భవనంలో సాయంత్రం నాలుగు గంటలకు హెచ్‌సీఎం కళాశాల దగ్గరున్న అంబెడ్కర్ విగ్రహం దగ్గర నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ భవనంలో జయంతి వుత్సవాల మేళా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 500మంది వృద్ధులకు వితంతువులకు వస్త్ర దానం చేయడం జరుగుతుందన్నారు. సుమారు రెండు వేల మందితో మేళా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిట్టీమాల సంపత్ కుమార్, కులాంతర వివాహాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల విజయకుమార్, దళిత కలామండలి కన్వీనర్ వద్దిముక్కల సురేష్, మాల యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మేడికొండ విద్యాసాగర్, మాలభేరి జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు ప్రియతం తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రసంగం ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసింది

### - డాక్టర్ ఏలూరి -



మార్కాపురం, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో నిర్వహించిన 'ప్రజాగళం' కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రజలకు, కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.. ఈ మేరకు మోదీ సభ అనంతరం విలేకరులతో మాట్లాడిన ఏలూరి.. లక్షలాది మంది రాకతో ప్రజాగళం కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయిందని వ్యాఖ్యానించారు. మోదీ ప్రసంగం ఆసాంతం ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా ప్రధాని వెల్లడించడంతో ప్రజలకు మరింత స్పష్టత వచ్చిందని చెప్పారు. ప్రధాని మోదీ మాట్లాడిన మాటలనే శ్రీమతి పురందేశ్వరి గారి నాయకత్వంలో తామంతా ప్రజల్లోకి తీసుకు వెళతామని వెల్లడించారు.. ఈ సభతో ఏపీలో ఎన్డీఏ ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందని ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు ప్రజాగళం సభ భారీ సక్సెస్ అయిందన్న ఆందోళనలో ఉన్నారని ఎద్దేవా చేశారు.. అందుకే ఎన్డీఏ కూటమి మీద ఆరోపణలు చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని ప్రధాని చెప్పిన మాట వాస్తవమన్న ఏలూరి.. ప్రధాని చెప్పినట్టుగానే కాంగ్రెస్ కు ఓటు వేస్తే వైసీపీకి వేసినట్టే అన్నారు.. అందువల్ల ఎన్డీయేను గెలిపించుకుంటే అభివృద్ధిని గెలిపించుకున్నట్టే అన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఏలూరి రామచంద్రారెడ్డి సూచించారు.

# షేర్ చేస్తున్నారా జాగ్రత్త

దేశంలో జియోరంగ ప్రవేశంతో టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. డేటా వినియోగం బాగా పెరిగింది. అన్ లిమి టెడ్ డేటా రావడంతో మనవాళ్లు దగ్గినా తుమ్మినా కూడా సోషల్ మీడియాలో పెట్టేస్తున్నారు. అలజడులు అల్లర్లు సృష్టించేలా కొందరు ఆకతాయిలు పోస్టులు పెడుతున్నారు. వాటిని షేర్ చేస్తూ సాధారణ పౌరులు కూడా ఇప్పుడు కటకటాల పాలవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తప్పుడు సమాచారాన్ని ఫేక్‌న్యూస్ కావాలని షేర్ చేసిన వారంతా ఇప్పుడు బుక్కైపోతున్నారు. జైలు పాలవుతున్నారు. ఎవరో కసితో కోపంతో పగతో సృష్టించిన పోస్టులను మీరు అత్యుత్సాహంతో షేర్ చేశారో జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే.. తాజాగా రెచ్చగొట్టే పోస్టులు-తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేసే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాద్‌లో వరు సగా ఒక మీడియాపై మహిళా పోలీస్ బాస్‌లపై తప్పుడు వార్తలు సృష్టించిన వారిని జైలుకు పంపారు. ప్రతీ పోస్టుపైన సైబర్ పోలీసులు నిఘా ఉంచుతున్నట్టు తెలిసింది. అభ్యంతరకర పోస్టులపై కామెంట్ షేర్లు చేయవద్దని పోలీ సులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్ -వాట్సాప్-ఇన్‌స్టాగ్రామ్ ఇలా అన్నిం టిపైనా పోలీసుల నిఘా నడుస్తోంది. భావ ప్రక టన స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడిగా వార్తలను నిర్ధారించుకుండా షేర్ చేశారో బుక్కైపో తారు. ఇతరులను రెచ్చగొట్టేలా కొన్ని వర్గాలను కించ పరిచేలా వ్యవస్థల విశ్వసనీయత దెబ్బతీసే పోస్టులపై ఇప్పుడు పోలీ సులు నిఘాపెడుతూ వారి పై చర్యలకు దిగుతున్నారు. సో నెటిజన్లు తస్మాత్ జాగ్రత్త.

# ప్రజాగాళం సభకు బయలుదేరిన టీడీపీ శ్రేణులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : టిడిపి, జనసేన,బిజెపిపార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలుకుతూ చిలకలూరిపేటలో ఏర్పాటుచేసిన ప్రజాగళం భారీ బహిరంగ సభకు భట్టిప్రోలు మండలం నుండి తరలిన టిడిపి శ్రేణు లు. ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో మం డల పరిధిలోని పలు గ్రామాల నుం డి టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో బస్సులు, కారులు,ద్విచక్ర వాహనాల ద్వారా చిలకలూరిపేటలో జరగనున్న ప్రజాగళం భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు.లంక గ్రామాల



నుండి అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా ప్రజాగణం సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన,మూడు పెద్ద పార్టీల ప్రముఖ నేతలు రానుండంతో ఈ ప్రజాగళం సభ కు ప్రాధాన్యత సంతరించుకున్నదని అందువల్లనే గ్రామస్థాయి నుండి కార్య కర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలి వస్తున్నారని సాయిబాబా అన్నారు. రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిన వైఎస్ఆర్సిపి పార్టీని అంతమొందించేందుకు తరలి వస్తున్న టిడిపి శ్రేణులను చూస్తే వైసిపి పార్టీని పాతాళలోకానికి తొక్కేస్తారని, జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారని ఆయన అన్నారు. భట్టిప్రోలు, ఐలవరం, వెల్లటూరు,పెద పులివర్రు, కోనేటిపురం, సూరేపల్లి, పల్లికోన,ఆలమూడి గ్రామాల నుండి బట్టు మల్లికార్జునరావు,మాచర్ల నాగరాజు, రామయ్య, వెంకటేశ్వరరావు, మోటూరు పు ణ్య శ్రీనివాసరావు,వాకా శేషుబాబు, రాయన ప్రసాదరావు, వేములపల్లి జగన్నాథం,యాకత్ అలీ బేగ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం, జన సేన, బిజెపి నాయకులు చిలకలూరి పేట సభకు తరలి వెళ్లారు.

## ప్రజాగళం సభకు తరలిన పసుపు దండు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: కూటమి పార్టీల ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద నిర్వహిస్తున్న ప్రజాగళం సభకు పసుపు దండు, జనసైనికులు, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఉప్పుగుండూరు గ్రామం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళుతున్న బస్సులను నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి పూర్ణ శంకర్రావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిధిలోని గ్రామాల నుండి వందల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజాకాలం సభకు వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, ఐటీడీపీ మండల అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి కనగాల శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

## కరేడు గ్రామానికి నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు లేకుండా ఆర్టీసీ అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి మూడు రోజుల క్రితం వరకు లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఆర్టీసీ అధికారులు కరేడు గ్రామానికి నైట్ హాల్ట్ ఏర్పాటు చేశారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో రాత్రిపూట బస్సును నిలుపుదల రద్దు చేయడం పట్ల ఆర్టీసీ అధికారులు తీసుకున్న నిర్ణయంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల రీజనల్ చైర్మన్ కలిసి వినతి పత్రం సమర్పిస్తామని గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఆర్టీసీ అధికారులు ఎప్పటిలాగే కరేడు గ్రామానికి రాత్రిపూట ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మండల పరిధిలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓలు తిరుమలశెట్టి రవి, ఇ.వి.రమణయ్య తెలిపారు. అమ్మనబ్రోలు జడ్పీ హైస్కూల్‌లో 130, గురుకుల పాఠశాలలో 127 ,బి నిడమానూరు జడ్పీ హైస్కూల్‌లో 199, ఉప్పుగుండూరు జడ్పీ హైస్కూల్లో 127, ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో 120 మంది పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా బెంచీలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

## అమ్మవారి గుడిలో మొక్కుబడి తీర్చుకున్న సెయింట్ ఆన్స్ కాలేజి పీడీ



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం వాసి అన్నం శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా వేటపాలెం నాగర్పమ్మ గుడిలో మొక్కుబడి తీర్చుకొని వందల మందికి భోజనం ఏర్పాటు చేశారు. భీమావారిపాలెం,శృంగారపురం ప్రజలు, స్నేహితులు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వందలాదిగా తరలివచ్చి అన్నం శ్రీనివాసరావు విందు స్వీకరించారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సభ ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షులుగా గుంటూరు జిల్లా అధ్యక్షులు కె.పి రంగారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కెమిస్ట్ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తన వంతుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాపట్ల జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడ్డ అసోసియేషన్కు అధ్యక్షులు చీరాల వాస్తవ్యులు చెంచయ్య, జిల్లా కార్యదర్శిగా కె.వి కుమార్, కోశాధికారి సూర్యనారాయణ రావు (జంపని ) సభాముఖంగా వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా సీమాంధ్ర డ్రగ్ డీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



డి. కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్, కోశాధికారి టి వీ సుబ్రహ్మణ్యం, పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల కార్యక్రమానికి పరిశీలకులుగా ఎం.వి వేణు మాధవరావు, శ్రీహరి రావు వ్యవహరించగా ఎన్నికల అధికారిగా కొల్ల ప్రకాష్ రావు కొత్త మాస వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, ఎస్వీఆర్ కుమార్, వివిధ ప్రాంతాల నుండి కెమిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మా కిష్టం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు ఆదివారం చదవటం మా కిష్టం కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపగ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, పి.పేరయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, ఐ.నరసింహం, విశ్రాంత ప్రిన్సిపాల్ కలిసి పిల్లలకు కథలు చెప్పటం జరిగింది. తదుపరి పిల్లలను ఒక్కొక్కరిచేత వారు చదువుతున్న తరగతి పుస్తకాల కొన్ని సబ్జెక్ట్స్‌లో వారికి బాగా వచ్చి అంశాలను పేపర్ పైన రాయించడం జరిగింది. తదుపరి ఒక్కొక్క పిల్లాడి చేత పుస్తకంలో ఒక పేరా చదివించడం జరిగింది. తదుపరి పిల్లలతో వేమన పద్యాలు చెప్పించటం జరిగింది. కార్యక్రమం చివరలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి చదవటం మాకిష్టం కార్యక్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో నడుచు



కోవాలని, ఈనాటి పిల్లలే రేపటి పౌరులని, చదవటం మాకిష్ఠం కార్యక్రమానికి పిల్లలు ఎక్కువగా రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది యస్.అనిల్ బాబు, యం. శివకుమారి, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి అశోక్ బాబును గెలిపించుకుంటాం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబు ను పార్టీ అధిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గం లోని ప్రజలలో ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా అల్లముడి గ్రామం నుండి జాన్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెబ్బ మున్ని ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తలతో ఆమె తరలి వెళ్లి, వరికూటి అశోక్ బాబును కలిసి పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు రెండు నెలలుగా పార్టీ కార్యక్రమాలను విస్తృత పరుస్తూ వైసీపీ శ్రేణులను ఎన్నికలకు సమయతం చేసే పనిలో అశోక్ బాబు సఫలీకృతం కావడంతో పార్టీ అధిష్టానం వరికూటి అశోక్ బాబుకు రాబోయే ఎన్నికలకు పార్టీ అభ్యర్థిగా ప్రకటించిందన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా అశోక్ బాబును గెలిపించుకుంటామని పార్టీ గెలుపు కోసం పనిచేసి వేమూరు లో నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేస్తామని ఆమె తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరేంద్ర వర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పమిడి రవీంద్ర కుమారుడు పమిడి సురేష్ రోషిత రత్న సాయి వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించిన బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు.



## జాతీయస్థాయిలో సత్తా చాటిన బీ ఈ సీ విద్యార్థి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజ నీరింగ్ కాలేజ్ విద్యార్థి జి రవితేజ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి 2024 జాతీయ స్థాయి గేట్-2024 పరీక్ష లో జాతీయ స్థాయి లో 2వ ర్యాంక్ ను సాధించినందుకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు, కాలేజ్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఘంటసాల రవితేజ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రముఖ వైసీపీ నాయకుడు టీడీపీ లోకి చేరిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ ప్రముఖ వైసిపీ నాయకుడు రాష్ట్ర ఎస్సీ సెల్ లీడర్ ముప్పిరి రాజశేఖర్ బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజ కవర్గ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాకప్పుకొని పార్టీలోకి చేరారు.

## ప్రజాగళం సభకు తరలిన టీడీపీ శ్రేణులు



దొనకొండ, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన బిజెపి కూటమి నేతృత్వంలో ఆదివారం సాయంత్రం చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పిడి గ్రామంలో జరుగుతున్న ప్రజాగళం బహిరంగసభకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 90 నుంచి 95 వాహనాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఆర్యవైశ్యులు వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలి






- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. ఆదివారం మార్కాపురం లోని సౌజన్య ఫంక్షన్ హాలులో పలువురు ఆర్య వైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, సతీమణి దుర్గకుమారి, తనయుడు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో ఆత్మీయ ఆహ్వానంలో ఆర్యవైశ్య సంఘం సభలో, రజక సంఘం సభ ఆధ్వర్యంలో మార్కాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్న వెంకట్ రాంబాబు మాట్లాడుతూ అన్యాయం అక్రమాలకు విరోధిని కానీ కులమతాలకు విరోధిని కానని పేర్కొన్నారు. నా మంచితనం వల్ల గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు కుల మతాలు చూడకుండా రూ.80వేలు పైచిలుక మెజార్టీతో నన్ను గెలిపించారు. అదేవిధంగా మార్కాపురం నియోజకవర్గ ప్రజలు కుల మతలు చూడకుండా నన్ను ఆశీర్వదించి మీ హృగ్గలో చేర్చుకోవాలని నీతి నిజాయితీ పాటించేటటు వంటి వ్యక్తిని ఓటు వేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, మరోసారి సేవ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తే మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మాట ఇస్తున్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటానని, వారి వ్యాపారం అభివృద్ధికి కృషి చేస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నా తెలిపారు. ముందుగా ఆర్య వైశ్య ప్రముఖులు, సభ్యులు, ఎమ్మెల్యే అన్నా దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా దంపతులను పలువురు ఆర్య వైశ్య సంఘ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, అన్ని రకాల వ్యాపార సంఘాలు, ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థలు కలసి ఆత్మీయ సమ్మేళనంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ అయినటువంటి చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన. కాలేజ్ రోడ్డులోని సౌజన్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనితా క్లబ్, అవోపా వారు, ఆర్యవైశ్య యువజన సంఘం, మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, వాసవి క్లబ్స్, అనుబంధ క్లబ్స్ సభ్యులు, అవోపా సభ్యులు, పట్టణ వ్యాపార సంస్థల ప్రజాప్రతినిధులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభకు తరలిన వెంకన్న సైన్యం



దొనకొండ, మేజర్‌న్యూస్: సమరానికి మేము సంసిద్ధం అంటూ దొనకొండ మండలం నుంచి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ గొరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో దొనకొండ మండల యువ నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి పర్యవేక్షణలో సుమారు 75 నుంచి 80 వాహనాల్లో చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పిడి గ్రామంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నేతృత్వంలో ఆదివారం సాయంత్రం జరుగుతున్న ప్రజాగళం సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## 11 మంది జూదరులు అరెస్ట్

- రూ.8460 నగదు స్వాధీనం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తమ్మలూరులో కోడి పందెలు స్థావరాలపై ఎస్.ఈ.బి అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. దర్శి ఎస్.ఈ.బి పరిధిలోని ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామం సమీపంలోని చిలకలేరు వాగు సమీపంలో కోడి పందేల బరి మీద దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నా రు. వారి వద్ద నుండి ఆరు పందెం కోడి పుంజు లు స్వాధీ నం చేసుకున్నారు. 8460 నగదును స్వాధీనం చేసు కున్నట్లు సెబ్ సిఐ సుందర రామయ్య తెలిపారు. నగదు ను కోడి పుంజులను స్థానిక స్టేషన్లో అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీస్‌లు తెలిపారు.

## ప్రజాగళంకు తరలి వెళ్లిన టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమీపంలో బొప్పూడివద్ద నిర్వహించనున్న చారిత్రాత్మక ప్రజాగళం బహిరంగసభకు ఆదివారం టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బయలుదేరి వెళ్ళారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద వందలాది వాహనాలకు జెండా ఊపి ప్రారంభిం చారు. ర్యాలీగా చిలకలూరిపేట బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, మర్నేని రామకృష్ణ, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగు ళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీ నివాసులు, యిర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలలను తనిఖీ చేసిన ప్రాంతీయ ఉపసంచాలకులు పద్మజాతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలం లోని అరివేముల, డిజిపేట ఆయుర్వేద వైద్యకేంద్రాలను ఆయుర్వేద ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ పద్మజాతి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయా వైద్యకేంద్రాల్లో రికార్డులను పరిశీలించి మం దులను తనిఖీచేసి ప్రజలకు అంది స్తున్న వైద్యసేవలను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా అరివేముల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయు ర్వేద వైద్యశాలను పరిశీలించి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి ఉపయోగంలో తీసుకురావాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలుకు సూచించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యకేంద్రాలకు వీలున్నంతమేర ప్రజలు వైద్యపరీక్షలకు వచ్చేవిధంగా చూడాలని అదేవిధంగా ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపి అరివేముల కేంద్రం జిల్లాలో రెండవస్థానంలో ఉండే విధంగా సేవలు అందిస్తున్న డాక్టర్ ఏడుకొండలును అభినందించి మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజాతి, డాక్టర్ ఏడుకొండలు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభకు తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో 23 పంచాయతీల నుంచి చిలకలూరిపేటలో నిర్వహించిన కూటమి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహాకూటమికి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండలం నుంచి భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్‌గా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించండి: అన్నా తనయుడు కృష్ణ చైతన్య




మార్కాపురం, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో మార్కాపురం నుండి పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాం బాబుని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని మార్కాపురం నియోజ కవర్గ వైసీపీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మె ల్యే అన్నా రాంబాబు తన యుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. ఆదివారం మార్కాపురంలోని హవేలి హోటల్ నం దు జరిగిన రజకుల ఆత్మీయ సమా వేశంలో అన్నా తన యుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైసీపీ ప్రభు త్వాన్ని మరలా అధికారం లోకి తీసు కురావాలన్నారు. మార్కా పురం అభ్య ర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా తనయుడు అభ్యర్థిం చారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారులు జగనన్నకు వైసీపీ ప్రభు త్వంకి అండగా ఉండాలన్నారు. వైసీపీ పాలనలో మంచి జరిగిందేనే మమ్మల్ని ఆశీర్వదిం చమని కోరుతున్నామన్నారు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు, కార్యక ర్తలు, రజక సంఘం సభ్యులు అన్నా తనయుడు కృష్ణ చైతన్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ ముఖ్య నాయ కులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడి యా సభ్యులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


















# వైకాపా అవినీతి వల్లే ఏపిలో అభివృద్ధి లేదు

**మొదటి పేజీ తరువాయి** చేయడం, మరోటి ఏపీలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడటం అని అన్నారు.

## పేదవారి గురించి ఆలోచించే ప్రభుత్వం ఎన్డీయే

దేశంలో పేదవారి గురించి ఆలోచించే ప్రభుత్వం కేవలం ఎన్డీయే మాత్రమే అనని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సేవానిరతితో సేవను అందిస్తోందన్నారు. దేశ ప్రజల్లో కోట్లాది మందిని పేదరికం నుంచి బయటపడేశామన్నారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి 10 లక్షలు ఇళ్లు ఇస్తే దానిలో 5 వేల ఇళ్లు పల్నాడుకే ఇచ్చామని చెప్పారు ప్రధాని. జల్ జీవన్ మిషన్ కింద ఏపీలో ఎలాంటి డబ్బు తీసుకోకుండా కోటి మందికి నల్లా కనెక్షన్ ఇచ్చామన్నారు.

## ఏపీ అభివృద్ధి కోసం బాబు, పవన్ కృషి

ఇదే సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై ప్రశంసలు కురిపించారు ప్రధాని మోదీ. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు, పవన్ రాత్రి పగలు కష్టపడుతున్నారన్నారు. కోటప్పకొండ నుంచి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తున్నట్టు భావిస్తున్నానని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే తాను ఆంధ్రప్రదేశ్‌కు వచ్చానన్నారు. మూడవ సారి అధికారంలోకి వస్తే దృఢమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఎన్డీయే లక్ష్యం వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నిర్మాణం జరగాలని కోరుకుంటున్నామన్నారు. భాగస్వాములు పెరగడం వల్ల ఎన్డీయే బలం మరింత పెరుగుతోందన్నారు.

## ప్రధాని మోదీ దేశానికే విశ్వగురువు

తెదేపా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీకి విచ్చేసినందుకు ఐదు కోట్ల ప్రజల తరఫున మోదీకి ఆయన స్వాగతం పలికారు. మోదీ ఒక వ్యక్తి కాదని.. భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చుతున్న ఓ శక్తి అని కొనియాడారు. మోదీ అంటే సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసమని అన్నారు. ప్రధానమంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. తాము నిర్వహించిన ప్రజాగళం సభ రాష్ట్ర పునర్‌నిర్మాణ సభ అని, ఇది ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ అని అన్నారు. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటివి చేస్తున్నారని.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో మోదీ పని చేస్తున్నారని చెప్పారు.


నోట్ల రద్దు వంటి సంస్కరణలతో ప్రధాని మోదీ భారత్ ముఖచిత్రాన్ని మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. పేదరికం లేకుండా చేయడమే మోదీ కల అని.. ఇందుకు మనమంతా ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలని అన్నారు. వికసిత్ భారత్‌కు ఇదే సరైన సమయమని.. అందుకు అందరూ అండగా ఉండాలని కోరారు. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించేందుకే తమ మూడు పార్టీలు జట్టు కట్టాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరిచ్చే తీర్పే.. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని ప్రజల్ని ఉద్దేశించి చెప్పారు. తమ జెండాలు వేరైనా.. అజెండా మాత్రం ఒక్కటేనని నొక్కి చెప్పారు. సంక్షేమం అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ తమ లక్ష్యమని వివరణ ఇచ్చారు.

## రాముడ్ని తెచ్చిన మోడీకి జగన్ ఎంత?

ఆంధ్ర రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీకి ఏపీ ప్రజల తరఫు నుంచి, అలాగే టీడీపీ, జనసేన పార్టీల నుంచి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. గతంలో వెంకటేశ్వరుని సాక్షిగా పొత్తు మొదలైతే.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా పొత్తు ఏర్పడిందన్నారు. 2014లో తిరుపతి బాలాజీ ఆశీస్సులతో ఎన్డీఏ విజయం సాధించి, ప్రభుత్వం స్థాపించిందని, 2024లో దుర్గమ్మ ఆశీస్సులతో ఎన్డీఏ అంతకన్నా ఘనవిజయం సాధిస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. ప్రధానిగా మోదీ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అయోధ్యకు రాముడ్ని తెచ్చి మోదీ ఇక్కడున్నారని.. చిటికెన వేలంత రావణుడు లాంటి జగన్ ఎంత అని దుయ్యబట్టారు. ధర్మానిదే గెలుపు, కూటమిదే పీఠం అని పవన్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఇదిలావుండగా పవన్ ప్రసంగం సమయంలో సభలో జనం కిక్కిరిసిపోవడంతో కొందరు ఫోకస్ లైట్ల టవర్‌పైకి ఎక్కగా ప్రధాని మోదీ మైక్ అందుకొని వారిని కిందకు దిగాలని విజ్ఞప్తి చేశారు. అటు బారికేడ్లు ఎక్కిన అభిమానుల్ని కూడా కిందకి దిగమని కోరారు. పోలీసులు వారిని కిందకు దించాలని, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో అందరూ కిందకు దిగొచ్చారు.




టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నా జీవితంలో ఎప్పుడూ ఇంత జనాన్ని చూడలేదు. జగన్ అరాచకపాలనపై ఎంతవ్యతిరేకత ఉందో జనసంద్రాన్ని చూస్తే అర్థమవుతోంది. ప్రజాగళం సభతో జగన్మోహన్ రెడ్డి పీడ రాష్ట్రానికి విరగడ కాబోతోంది. రాబోయే ప్రజాప్రభుత్వం 5కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తుంది.

మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఇది మరో కురుక్షేత్ర యుద్ధం, అయిదేళ్ల అరాచకపాలనకు చరమగీతం పాడే సమయం దగ్గర పడింది. 2014లో గుంటూరు సభను నేనే పర్యవేక్షించా, మళ్లీ 2024లో కూడా సభా నిర్వహణ బాధ్యత నాకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నా. కూటమి తిరుగులేని విజయానికి బొప్పూడి సభ సూచికగా నిలవబోతోంది. బొప్పూడి ఆంజనేయస్వామి సాక్షిగా రాబోయే ఎన్నికల్లో విజయదుందుభి మోగించబోయేది మనమే.

ప్రజాగళం సభలో నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతివర్గానికి ప్రజాగళం భరోసా ఇవ్వబోతోంది. ప్రజా ప్రభుత్వంలో యువత, మహిళల కలలకు రెక్కలు తొడుగుతాం. అయిదేళ్లలో ఆగిపోయిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించుకుందాం. ఆగిపోయిన అమరావతిని పునర్నిర్మించుకుందాం, సువర్ణాంధ్రప్రదేశ్‌కు బాటలు వేద్దాం.

ప్రజాగళం సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గరళాన్ని నింపుతున్న వ్యక్తికి ప్రజాగళం గుణపాఠం కావాలి. గొడ్డలిపోటు నేతకు ఈ సభ ద్వారా గుండెపోటు తెప్పించాలి. అబద్దాలపై అబద్దాలు చెబుతూ ముఖ్యమంత్రి అవినీతి పాలన సాగిస్తున్నారు. అబద్దాల కోరు సిఎంను అత్తారింటికి దారేది చెట్టుకింద నిలబెడితే ఆకులు రాలడమే కాదు, చెట్టు కూకటివేళ్లతో పడిపోతోంది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన అరాచక పాలకుడ్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి. ఎపిలో చంద్రబాబు, పవన్, బిజెపి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం వచ్చి మళ్లీ అభివృద్ధి బాట పట్టాలి.

బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రజాగళం సభ ఎపి రాజకీయాల్లో చరిత్ర సృష్టించబోతోంది. అయిదేళ్లుగా అవినీతి పాలన కారణంగా ఎపి రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్రానికి అమరావతి రాజధాని కావాలంటే ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రావాలి. దేశంలో ఎన్నో కొత్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి, రాజధాని లేని రాష్ట్రం ఎపి మాత్రమే. అవినీతితో పాటు రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే. వెనుకబడిన యుపిని అక్కడి సిఎం యోగీ ఆదిత్యనాథ్ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా మార్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలంటే ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావాలి.

బిజెపి సీనియర్ నేత జివిఎల్ నరసింహరావు మాట్లాడుతూ దేశాన్ని 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ప్రధాని కృతనిశ్చయంతో ఉన్నారు. గత అయిదేళ్లలో ఎపిలో అభివృద్ధి శూన్యం, కేంద్రం సహకారంతోనే కొద్దిపాటి అభివృద్ధి. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరం కలసికట్టుగా ముందుకు సాగుదాం. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి ఎన్‌డిఎ కూటమి ద్వారా మాత్రమే సాధ్యం.

ప్రజాగళం సభలో రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను అంతమొందించడానికి టిడిపి-జనసేన-బిజెపి కూటమి. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ద్వారా జగన్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారు. దోపిడీదారులకు సహకరించిన ఏ ఒక్కరినీ కూటమి వదలదు. జూన్ 4న కౌంటింగ్ తర్వాత దేశానికి మూడోసారి ప్రధానిగా మోడీ, ఎపిలో చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తారు. కూటమి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వైసిపి పాలకులకు తగిన గుణపాఠం తప్పదు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి సింగిల్ డిజిట్ స్థానాలు కూడా రావు.



గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణం అందరం కలసికట్టుగా ముందుకు సాగుదాం. దోపిడీ పాలనకు చరమగీతం పాడి ప్రజాప్రభుత్వాన్ని స్థాపిద్దాం. దొంగల ప్రభుత్వాన్ని తరిమికొడతాం, ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెడదాం.

జనసేన సీనియర్ నేత బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ అయిదేళ్లలో రాష్ట్రంలో విధ్వం సం తప్ప అభివృద్ధి లేదు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఎపిని నిలిపిన ఘనత దుర్మార్గపు జగన్‌ది. ఎన్డీఏ కూటమి ద్వారానే రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందబోతోంది.

టిడిపి సీనియర్ నేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రజాగళం అయిదు కోట్ల ఆంధ్రుల గళం. జగన్‌కు చాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రాన్ని ధ్వంసం చేశారు, ఇంకొక చాన్సిస్తే రాష్ట్రాన్నే లేకుండా చేస్తారు. అయిదుకోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్ కోసమే ప్రజాగళం. మూడు పార్టీల కార్యకర్తలు ఉమ్మడిగా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కలసికట్టుగా పనిచేయాలి.

మాజీమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అయిదేళ్ల అరాచకపాలనలో అభివృద్ధి లేదు, రాజధానిలేదు, మహిళలకు రక్షణలేదు. తిరిగి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం కోసమే బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఏర్పాటు. కూటమి పంతం, వైసిపి పాలన అంతం.. ఈ నినాదంతోనే ముందుకెళ్తాం.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసుల వైఫల్యం

బొప్పూడికి ఇరువైపులా జాతీయ రహదారిపై 20 కిలోమీటర్ల మేర స్తంభించిపోయిన ట్రాఫిక్. ఏ మాత్రం సహకరించని పోలీసులు, రోడ్లపైనే నిలచిపోయిన లక్షలాది ప్రజలు. పోలీసుల వైఖరిపై కూటమి నేతల తీవ్ర ఆగ్రహం, ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు. పోలీసుల నిర్వాకంతో ప్రజాగళం సభా ప్రాంగణం వెలుపల సగానికిపైగా జనం.














## కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్‌ని సందర్శించిన చిన్న జీయర్ స్వామి



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆదివారం మార్కాపురం పట్టణంకు విచ్చేసిన సందర్భంగా కందుల గౌతమ్ నాగిరెడ్డి విన్నపం మేరకు కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్‌ని సందర్శించి రోగులకు పండ్లు ప్రసాదాలు అందజేశారు. బాలింతలను పరామర్శించి ఆశీర్వదించారు. పుట్టిన పిల్లలను దీవించి, హాస్పిటల్ స్టాఫ్‌ని ప్రేమతో పలుకరించి మానవ సేవయే మాధవ సేవ అని హితోపదేశం చేశారు. గౌతమ్ నాగి రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించి, ఎంతో వృద్ధిలోకి రావాలని మంచి భవిష్యత్తు కలగాలని జీయర్ స్వామి ఆశీర్వదించారు.

## ఎన్డీఏ కూటమి ప్రజాగళం బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరుగు ఎన్డీఏ కూటమి ప్రజాగళం బహిరంగ సభకు బయలుదేరిన బస్సులకు నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు జండా ఊపి ప్రారంభించారు. మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం మండలం, మరియు తర్లపాడు కొనకల మెట్ల పొదిలి మండలాల నుండి ఎన్డీఏ కూటమి మహాసభకు బస్సులు బయలుదేరినట్లు పివి కృష్ణారావు తెలిపారు. సభకు వెళ్లే కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు అన్ని చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి బస్సు నుండి కార్యకర్తల అలనా పాలన చూసుకునేందుకు ఇన్చార్జిని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం మహానైవేద్యం కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమడుగుల ఎంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, పలువురు భక్తులు, అర్చకబృందం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి యంపి అభ్యర్థి చెవిరెడ్డిని కలిసిన ఎంపిపి మూడమంచు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి చెవిరెడ్డిభాస్కరరెడ్డిని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా వైసీపి అధిష్టానం ప్రకటించినందుకు చెవిరెడ్డిని కలిసిన ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు, షేక్ బుజ్జి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా నియోజక వర్గంలో పార్టీపరిస్థితిని కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ గెలుపు అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమన్వయంతో వైసిపిశ్రేణులు పనిచేసి ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమపాలన ప్రజలకు వివరించి భారీ మెజారిటీ సాధించి గెలిపించడానికి కృషిచేయాలని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, షేక్ బుజ్జి, ఇతర నాయకులకు చెవిరెడ్డి భాస్కరరెడ్డి సూచించారు.

# 'ప్రతిభామూర్తి ప్రకాశం పంతులు' పుస్తకావిష్కరణ





అద్దంకి ,మేజర్ న్యూస్: పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన ప్రతిభా మూర్తి ప్రకాశం పంతులు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్లోని మారంవారి సేవా సదన్ నందు ఆదివారం జరిగింది. పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివియం సత్యనా రాయణ అధ్యక్షత వహించారు. లక్కరాజు విశ్వమోహన్ సభాహ్వానం చేశారు. ప్రకాశం పంతులు విగ్రహం అద్దంకిలో ఎలా నిలబడిందనే విషయాన్ని తర్వాత తరాలు తెలుసుకోవటానికి నేటి యువత ప్రకాశం పంతులు చరిత్ర తెలుసుకొని స్ఫూర్తి పొందడం కోసం శ్రీరామచంద్రమూర్తి ఈ పుస్తకాన్ని వ్రాశారని సత్యనారాయణ అన్నారు. కంతం రాజు శివరామ కోటేశ్వరరావు ప్రార్థన గీతంతో సభను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సిపిడిసియల్ నల్లూరి మస్తాన్ రావు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల స్వరూపం ప్రకాశం గారని, ప్రతిభామూర్తి ప్రకాశం పంతులు అని ఆయన అన్నారు. మొదటి సంచకను వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) కు అందజేశారు. శతావధాని నారాయణం బాలసుబ్రమణ్యం పుస్తకాన్ని సమీక్షించారు. ప్రకాశం జీవితంలోని అనేకమైన ఉజ్వల ఘట్టాలను మంత్రిగా, ముఖ్యమంత్రిగా వారొనరించిన గొప్ప పనులను ఈ పుస్తకంలో రాయడం ద్వారా నేటి విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని పొందగలరని దేశభక్తులుగా రాణించగలరని అన్నారు. అద్దంకి నడిబొడ్డున ప్రకాశం పాదముద్రలు పడిన చోట నిలువెత్తు ప్రకాశం విగ్రహం ప్రతిష్టించడానికి ప్రకాశం మిత్ర మండలి చేసిన కృషికి దర్పణమే ఈ పుస్తకం అని అన్నమనేని వెంకట్రావు అన్నారు.

తెలుగువారి తెగువను మేధావితనాన్ని ఉత్తరాది వారికి రుచి చూపించిన నిష్కలంక దేశభక్తుని జీవిత ఘట్టాల సమాహారం ఈ గ్రంథమని డాక్టర్ యు దేవపాలన అన్నారు. వారణాసి రఘురామ శర్మ గాడేపల్లి దివాకర దత్తు లక్కరాజు చంద్రశేఖర్ శేషతల్పసాయి తో పాటు పలువురు రచయితను అభినందించారు. అనంతరం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజా దంపతులను సాహితీ మిత్రమండలి అధ్యక్ష కార్యదర్శులు లక్కరాజు చంద్రశేఖర్, కె.వి పోలిరెడ్డి, అద్దంకి బ్రాహ్మణ సేవా సమితి బాధ్యులు జమ్మలమడక హనుమంతరావు, ఈదర శివప్రసాద్, సృజన సంస్థ బాధ్యులు మల్లాది శ్రీనివాసరావు, సంకా బాబు, ప్రకాశం మిత్రమండల బాధ్యులు మొహమ్మద్ రఫీ ఘనంగా సత్కరించారు.

## ఎంపి వైవి సుబ్బారెడ్డిని కలసిన షంషిర్ అలీ భేగ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసిపి రాష్ట్ర అగ్ర నాయకులు, పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బారెడ్డిని శనివారం తన నివాసంలో ఆయనను ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డికి షంషిర్ అలీభేగ్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని వారిని కోరారు. తనకు ఎంతో కీలకమైన మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలను అప్పజెప్పడం చాల ఆనందంగా ఉందని, పార్టీ అభ్యర్థుల విజయం కోసం శాయశక్తుల కృషి చేస్తానని షంషీర్ అలీభేగ్ అన్నారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డికి మున్సిపల్ చైర్మన్ సీహెచ్. బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎమ్ఎస్ఎం ఈ కార్పోరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్‌లు శాలువ కప్పి బొకే అందజేసి ఘనంగా సన్మానించారు.

## వినియోగదారుల వ్యవహారాల్లో కృత్రిమ మేధస్సు బాధ్యతాయుతంగా ఉపయోగపడాలి'



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల ఉత్సవాలు 2024లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఆదివారం చెన్నైలోని జాతీయ వినియోగదారుల సమన్వయ సమితి సమావేశంలో ప్రస్తుత థీమ్ 'వినియోగదారుల వ్యవహారాల్లో కృత్రిమ మేధస్సు బాధ్యతా యుతంగా ఉపయోగపడాలి' అంశంపై పోస్టర్ విడుదల జరిగింది. ఆంధ్ర అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా.పల్లె పాడు దామోదర్, ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.సి.ఐ జాతీయ కమిటీ చైర్మన్ డా.అనంత శర్మ మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల ఉద్యమాన్ని పటిష్టవంతం చేయాలని, నూతన వినియోగదారుల రక్షణ చట్టం 2019, వ్యక్తి గత డేటా భద్రతా చట్టం 2023, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000 పై చైతన్య వంతులను చేయాలని వినియోగదారుల ప్రతినిధులను కోరారు. ఆంధ్ర రాష్ట్రం లో త్వరలో జిల్లా స్థాయి కమిటీ లను పూర్తిచేస్తామని ఆంధ్ర అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి తెలిపారు. నేటి కార్యక్రమంలో సి.సి.ఐ తిరుపతి అధ్యక్షుడు రాజారెడ్డి, క్యాట్కో చైర్మన్ శంకర్ లాల్ చౌరాసియా, జాయింట్ సెక్రటరీ అన్నాప్రగడ శివపార్వతి, తెలంగాణా రాష్ట్ర కమిటీ మహిళా ప్రతినిధులు దొంతి శిల్పారెడ్డి, సుప్రభలు పాల్గొని ప్రసంగించారు.



## ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైసిపిలో చేరిన 18 బ్లాక్ టీడీపీ నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో మార్కాపురం పట్టణంలోని 18 బ్లాక్‌కు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం మార్కాపురం పట్టణములోని గోకుల కాలనీకి చెందిన ఏరువ శ్రీనివాసులు(బంకు శ్రీను), తగరపు ఆదినారాయణ, గోవిందు యాదవ్, మహిళలు, పలువురు టీడీపీ నాయకులు వైసీపీలో చేరగా వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబు వారికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి దోహదపడతాయన్నారు. ఈ ఎన్నికల్లో మార్కాపురం నుండి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## డాక్టర్ వి ప్రసాద్‌కు కరణం బలరాం నివాళి



చీరాల, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్‌కు ఘన నివాళి అర్పించారు. స్థానిక సరస్వతి నర్సింగ్ హోం అధినేత డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ నివాస గృహానికి ఆదివారం కరణం బలరాం చేరుకుని డాక్టర్ భౌతిక కాయానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, డాక్టర్ హైమా సుబ్బారావు, కల్లగుంట అంజమ్మ, మామిడాల సుబ్బారావు, కట్టా చంద్ర, షేక్ సుభాని, వాసిమల్ల బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

## - ఆరు పరీక్షా కేంద్రాలు - 1059 మంది విద్యార్థులు

అద్దంకి, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. మండలంలోని మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 1059 మంది రెగ్యులర్, 39 మంది ప్రవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పట్టణంలోని బాలుర, బాలికల, కాకాని పాలెం జిల్లా పరిషత్తు పాఠశాలతో పాటు శ్రీ చైతన్య స్కూల్, బెల్ అండ్ బెన్నెట్ స్కూల్, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 57 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా పని చేయనున్నట్లు ఎంఈఓ గంగాధర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు తీసుకురాకూడదని సూచించారు.

# వైసీపీ అభ్యర్థి నాగార్జునరెడ్డి రాజకీయ నేపథ్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ 2024 వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగార్జునరెడ్డి పోటీ చేయనున్నారు. ఈయన 1981లో మాజీ ఎమ్మెల్యే కుందూరు పెద్ద కొండారెడ్డి, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. అమెరికాలోని టెక్సాస్లో ఎం.ఎస్ పూర్తి చేసి 2007-2010 సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేసి స్వదేశానికి వచ్చారు. 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నుంచి వైసీపీ తరఫున పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా గిద్దలూరు నియోజకవర్గంలో వైసిపి తరఫున వైసీపీ టికెట్ సంపాదించుకొని గిద్దలూరు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్‌కు కంచుకోటలా ఉండే గిద్దలూరు నియోజకవర్గం అదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి తర్వాత అత్యధిక మెజార్టీ ఇచ్చిన గిద్దలూరు నియోజకవర్గం ఇప్పుడు కూడా అదే మెజార్టీ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

# కరణం వెంకటేష్‌ను కలిసిన చిమటా సాంబు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును మాజీ పార్లమెంట్ సభ్యుడు చిమట సాంబు మర్యాద పూర్వకంగా క లుసుకున్నారు. స్థానిక రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం చిమట సాంబు కరణం వెంకటేష్‌బాబును కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారిరువురు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై కొంత సమయం ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు చేస్తున్న అధికారులు



కొండపి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులోకి రావడంతో అధికారులు కోడ్ అమలు చేసే పనిలో పడ్డారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ నాగమణి సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యటించారు. దుకాణాలపై, నివాసల ప్రహరీలపై వేసిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గోడపత్రికలను తొలగించడం జరిగింది. అలాగే పెద్ద, పెద్ద ఫ్లెక్సీలను సైతం తొలగించారు. ఎవరు కూడా ఎన్నికలు ముగిసేంత వరకు ఎలాంటి రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.

# ప్రజాగళానికి భారీగా కదిలిన తెలుగు తమ్ముళ్లు

కొండపి, మేజర్‌న్యూస్: ఆదివారం గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు కొండపితో పాటు మండలం నుంచి తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై తెదేపా, భాజపా, జనసేన జెండాలు కట్టుకొని సంబరాలు చేస్తూ, ఆనందంగా సభకు బయలు దేరారు. దారి పొడవున జై తెలుగు దేశం, జై జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు.



# భూపతిపల్లి పంచాయతీలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని భూపతిపల్లి పంచాయతీలో బోడిచర్ల ఎస్సీ పాలెంలో పలు వైసీపీ కుటుంబాలు, మిట్టమీదపల్లి గ్రామం లోని ఎస్టి కాలనీలోని పలు వైసీపీ కుటుంబాలు మొత్తంగా భూపతిపల్లి పంచాయతీలోని కుటుంబాలు తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బోడిచర్ల ఎస్సీ కాలనీలో బిక్కి రాంచంద్రుడు, కాటమల హనుమంతు, కాటమల రామాంజినేయులు, కాటమల చిన్న హనుమంత్, కాటమల సత్యామయ్య, కాటమల ప్రశాంత్, కాటమల బాలచిన్నయ్య, బిక్కి శేఖర్, అక్కల పెద్ద గాలెయ్య, అక్కల చిన్న గ్యాలయ్య, అక్కల అంజి, సలగాల చెన్న కేశవులు, సలగాల వెంకటేశ్వర్లు, నేరెళ్ల జాన్ తదితర 25 కుటుంబాలు చేరారు.

మిట్టమిదిపల్లి ఎస్టి కాలనీలో జగన్నాథం శ్రీనివాసులు, జగన్నాథం వెంకటస్వామి, గరికపాటి రామారావు, గరికపాటి సమయ్య, శ్రీరామ్ ప్రసాద్, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, శ్రీరామ్ తిమ్మక్క, శ్రీరామ్ కుమారక్క, పొన్నర్సు నవీన్ కుమార్, పొన్నర్సు జాన్ పాల్, పొన్నర్సు వెంకటమని, గరికపాటి పద్మావతి, గరికపాటి గంగ, గరికపాటి నారాయణ, గరికపాటి రామారావు తదితర 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ చేరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి పాలన లో గత 5 సంవత్సరంల నుండి ఎస్సీలకు యస్టీ లకు వరగబెట్టింది ఏమీ లేదని పైగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు సైతం తీసేశారని కందుల నారాయణరెడ్డితోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధ్యమని అప్పుడే తమ బతుకులు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భూపతి పల్లి పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాగళంకు బయలుదేరిన ఉమ్మడి శ్రేణులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమీపంలో బొప్పూడివద్ద నిర్వహించనున్న చారిత్రాత్మక ప్రజాగళం బహిరంగసభకు ఆదివారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణం నుండి మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా బిజెపి సాంప్రదాయ టోపీలు ధరించి జెండాలు చేతబట్టి అనంతరం చిలకలూరిపేట బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పదోతరగతి పరీక్షలకు 593 మంది విద్యార్థులు



కొండపి, మేజర్‌న్యూస్: 2023-24 విద్యా సంవత్సరానికి నేటి నుంచి మండలంలో 593 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు ఎంఈవోలు కె.సురేఖ, రామారావులు తెలిపారు. ఎంఈవో సురేఖ తెలిపిన వివరాల మేరకు మండలంలోని 11 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరువుతారన్నారు. విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల కళాశాల, చాణక్య జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏఏర్పాటు చేసిన్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు 36 మంది సిబ్బందిని ప్రభుత్వం నియమించిన్నట్లు చెప్పారు.

# దుర్గా ఐవిఎఫ్ సెంటర్‌లో సంతానం కలగడం దంపతులతో గెట్ టు గెదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐవిఎఫ్ ద్వారా సంతానం కలిగిన దంపతులచేత గెట్ టు గెదర్ కార్యక్రమం ఒంగోలులోని దుర్గ ఐవిఎఫ్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది. సంతానం కలిగిన దంపతులు తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ దుర్గా ఐవిఎఫ్ సెంటర్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా వైద్యం చేయడం వల్లనే సక్సెస్ సాధిస్తున్నారని తెలియజేశారు. దుర్గా టెస్ట్



ట్యూబ్ బేబి సెంటర్. ఏర్పాటు చేసి 9 ఏళ్ళయ్యింది. దుర్గా నర్సింగ్ హోం 27సంవత్సరాలు అయ్యిందని నిర్వాహకులు తెలిపారు. 63 శాతం సక్సస్ రేటు సాధించామని ఐవిఎఫ్ ద్వారా సంతానం ఆధునిక వైద్య పరికరాలతో, ఆధునిక పద్ధతుల ద్వారా చికిత్స జాతీయ స్థాయిలో సక్సస్ రేటు కంటే అధికంగా సక్సెస్ రేటు సాధించినందుకు గర్వంగా ఉందని వారు తెలిపారు. ఐవిఎఫ్ సెంటర్ నిర్వాహకులైన డా.జే.శైలజ, డా.ప్రత్యూష, డా.సుస్మిత మాట్లాడుతూ ఐవిఎఫ్ ద్వారా నేటి వరకు 300 మందికి పైగా కాన్పులు చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. సంతానం లేని వారు దుర్గా ఐపీఎఫ్ సెంటర్ ద్వారా సంతానం కలిగించుకొని తద్వారా తల్లిదండ్రుల కోర్కె తీరుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పిల్లలు లేనివారు సంతానం పొందవచ్చునని వైద్యులు తెలిపారు.

# వైకాపా ప్రభుత్వంలోనే అర్హులకు సంక్షేమ పథకాలు



పొదిలి, మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. అదివారం స్థానిక మసీద్ తోట లోని మాజీ వార్డు సభ్యులు ముల్లా మీరాబి ఆధ్వర్యంలో కృష్ణ చైతన్యకు పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించా లన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు పలువురు వైకాపా నాయకులు పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మందలపు శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి ,కొత్తూరు శీను, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు, ముక్కు శ్రీనివాసరెడ్డి, మందలపు శ్రీనివాస్ రెడ్డి, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ , రాములేటి మస్తాన్ ఖాదర్ ఉన్నిసా ముల్ల జిందా బాషా, ముళ్ళ జిల్లాని, ముల్ల ఆరిజ్, ముల్ల మన్సూర్ , ముల్ల చైనా, మందగిరి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశి తదితరులు పాల్గొన్నారు.

## గునుపూడి ఆధ్వర్యంలో ప్రజా గళం బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిన కార్యకర్తలు

పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ప్రజా గళం బహిరంగ సభకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వాహనాలతో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆదివారం గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. బహిరంగ సభ కు తరలివెళ్లిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ,దివ్వెల మురళి,జ్యోతి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి నరసింహారావు , షాహిద్, మహమ్మద్. తెలుగు యువత మండల ప్రెసిడెంట్ ఆధ్వర్యంలోని భారీ వాహనాల్లో పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజా గళం సభకు తరిలి వెళ్ళారు ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలలో తెలుగుదేశం విజయం సాధిస్తుందని చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతాడని ఆయన అన్నారు. ఆయన వెంట కాటూరి హనుమంతరావు, ఎన్ వెంకట్రావు, వై వెంకట్రావు, సిహెచ్ వెంకట్, సిహెచ్ రాజశేఖర్, ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరండి.... అభివృద్ధిని సాధించండి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నేడు తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో హనుమంతునిపాడు మండలంలోని గ్రామాల నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న సందర్భంగా సీనియర్ నాయకులు కుందురు నారాయణ రెడ్డి వర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. మండలంలోని 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు యూనిట్ బూత్ ఇన్చార్జిలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రజాగళం సభకు తరలిన బిజెపి శ్రేణులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజాగళం సభకు ఒంగోలు పార్లమెంటు నుంచి భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ టౌన్



ప్రెసిడెంట్ శివాజీ యాదవ్ జిల్లా జనరల్ సెక్రెటరీ అభిరుచి మధు, నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ సెగ్గం శ్రీనివాసులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ దాము, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిగే లక్ష్మణ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆదివారం ఎన్డీఏ కూటమి ఎంతో విజయవంతంగా జరిగినది. రాబోయే రోజుల్లో అరాచక పాలన వైసీపీని తరిమి వెయ్యడం కాయం ఎన్నో లక్షల మంది సభను విజయవంతం చేశారు.

## యదేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వడ్డించేవాడు మనోడు అయితే ఏ పంక్తిలో కూర్చొన్న సరి పోతున్నది అన్న విధంగా మండల అధికారులు తీరు ఉన్నాది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. అయితే అధికార పార్టీ నాయకులకు సలాం కొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులకు వర్తించదు అనే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు నుండి విమర్శలు వస్తున్నాయి. మండలలోని వేముల బండ, పోలవరం గ్రామాలలో నియోజక వర్గం ఇంచార్జ్, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేముల బండ, పోలవరం గ్రామంలో ఎన్నికల నిబంధనలు ఉల్లగించి, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ కార్యాలయంపై వై.సి.పి రంగులు వేయటం ఏంటని పలువురు ప్రశ్నస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన సామాజిక భవనానికి వైకాపా రంగులు వేశారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# ప్రజాగళం సభకు వెళ్లిన టిడిపి శ్రేణులు





తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోనీ బొప్పూడి గ్రామంలో జరుగుతున్న చలో ప్రజాగళం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారతదేశం ప్రధానమంత్రి మోడీ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్, ముఖ్య అతిథులుగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు, జనసేన పార్టీ జన సైనికులతో బస్సులు వాహనాలతో అన్ని ఊర్లో ర్యాలీ చేస్తూ బయలు దేరి వెళ్లారు.

### గిద్దలూరు ....

పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట సమీపంలో బొప్పూడి వద్ద టీడీపీ, జనసేన, బీజేపీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభకు గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట, కొమరోలు, రాచర్ల, గిద్దలూరు మండలం, టౌన్ నుండి వందలాది వాహనాల్లో, వేలాది మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, ప్రవేట్ వాహనాలలో ప్రతీ ఒక్కరూ ఎంతో ఉత్సాహంతో, రాష్ట్రంలో చీకటి పాలన పోయిందని రానున్నది రామన్న రాజ్యమే, గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డీదే గెలుపు అంటూ నినాదాలు చేస్తూ బహిరంగ సభకు బయలుదేరారు.



## క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన వాసవి డిగ్రీ విద్యార్థులు

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక వాసవి డిగ్రీ కళాశాల యందు గ్యారప్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారు ఆదివారం నిర్వహించిన ఇంటర్వ్యూలో 9



మంది విద్యార్థినీలు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరందరూ హైదరాబాద్ ఫార్మా సంస్థలలో ఉద్యోగాలు పొందారని కళాశాల ప్రిన్సిపల్ కె.రాము తెలియచేశారు. ఎంపికైన వారికి కళాశాల అధినేత గొళ్ళ రత్నం అభినందనలు తెలియజేశారు. మన ప్రాంతం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన గ్యారప్ సంస్థ వారికి గొళ్ళ రత్నం సత్కరించారు.

## ప్రజాగళంకు బయలుదేరిన శ్రేణులు

### - ర్యాలీగా తరలిన వందలాది వాహనాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం చిలకలూరిపేట సమీపంలో బొప్పూడి వద్ద తెలుగుదేశం జనసేన బిజెపి అధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిధులుగా పాల్గొననున్న ప్రజాగళం బహిరంగసభకు ఆదివారం సిఎస్ పురం మండలం నుండి మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకుల అధ్వర్యంలో వందలాది వాహనాల్లో శ్రేణులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా స్థానిక మండల టీడీపీ కార్యాలయం నుండి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి జెండాలు కట్టుకున్న వాహనాలు ర్యాలీగా బయలు దేరి విక్టరీ సంకేతం చూపిస్తూ బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలతో కాలం వెల్లబుచ్చిన మేరుగ నాగార్జున

**ప్రజల్లోకి వెళ్లే పార్టీ ప్రచార కార్యక్రమాలు మొదలయ్యేనా...!!**

**అనుబంధ సంఘాల ప్రకటించకపోవటంపై పార్టీశ్రేణుల్లో అసంతృప్తి....**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల అవ్వటంతో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాలు ఎక్కడిక్కడికే నిలిచిపోయాయి. ఇక రాజకీయ పార్టీలు ప్రచారంతోనే ఆయా అభ్యర్థులు ముందుకెళ్లాల్సిన పని తప్పటలేదు.... సంతనూతలపాడు నియోజకవర్గం అధికార పార్టీ వైసీపి అభ్యర్థిగా మేరుగ నాగార్జున కొనసాగుతుండగా ఆయనని సమన్వయకర్తగా ప్రకటించినప్పటినుండి నేటి వరకు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితమయ్యారు. దీనితో పార్టీ పరమైన పార్టీ నాయకులను కలుపుకుపోయే పరిచయ కార్యక్రమాలు నామ మాత్రంగా కొనసాగాయి. సంతనూతలపాడు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రిగా కొనసాగుతూ ప్రభుత్వం ప్రకటించిన వివిధ పథకాలల్లో భాగంగా ఆసరా చెక్కులు పంపిణీ, ఇళ్ల పట్టాల పంపిణీ, ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాల కార్యక్రమాలు, వాలంటీర్ల వందన కార్యక్రమాలతోనే సరిపెట్టారు. ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాలు కావునా వచ్చే ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్దిపొందుట కొరకు వచ్చిన వారే కాబట్టి దీనిని ప్రజాస్పందనగా భావించారు. కాని శనివారం విడుదలైన ఎన్నికల షెడ్యూలతో ప్రభుత్వ కార్యక్రమాలల్లో రాజకీయ నాయకులు పాల్గొనటకు అవకాశం లేదు. దీంతో కేవలం పార్టీ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులను కలుపుకొని వారిలో జోష్ పెంచి గ్రామస్థాయి నాయకుల వరకు ఐక్యతను కొనసాగిస్తూ ముందుకు నడవాల్సి ఉంది. పార్టీ ప్రచార కార్యక్రమాలు కొనసాగించటానికి మండల స్థాయి నాయకత్వంతో పాటు వివిధ అనుబంద సంఘాలు, గ్రామ స్థాయి నాయకత్వాలను సమన్వయంతో పరిచయ కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉంది. కాని నేటి వరకు మండల స్థాయి వైఎస్సార్ పార్టీ అనుబంద సంఘాల నాయకత్వాలను ప్రకటించనే లేదు. ఎందుకు రహస్యంగా ఉంచారో ఆశావాహులకు అర్థం కావటం లేదు. అనుబంద సంఘాల నాయకత్వాలను ప్రకటించక పొవటంలో మండల స్థాయి నాయకుల నిర్లక్ష్య వైఖరిగా కొంత మంది నేతలు బాహటంగా విమర్శిస్తున్నారు. వాస్తవానికి అనుబంద సంఘాల నాయకత్వాల ప్రకటనతో వివిధ విభాగాలల్లో ఆశావాహులలోని ఉత్సాహం పెరిగి పార్టీ బలోపేతానికి, ఎన్నికల వ్యూహాలకు అసంతృప్తిని అదుపుచేయటానికి ఉపయెగపడుతుందని పార్టీశ్రేణులు అభిప్రాయం వెల్లబుచ్చుతున్నారు.

**– ప్రజల్లోకి వెళ్లే పార్టీ ప్రచార కార్యక్రమాలు మొదలయ్యేనా...!!**

సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో మండలాల పరిధిలోని గ్రామాల వారీగా పార్టీ కార్యక్రమాన్ని ఎలా ముందుకు నడిపించాలో ప్రణాళికాబద్దంగా చేయుటకు నాయకత్వం నేటి వరకు ఎలాంటి వ్యూహ కార్యక్రమాలు చేయక పోటవంపై పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం కనిపిస్తుంది. ప్రత్యక్షంగా ప్రజలతో ఇంటింటికి వెళ్లి ఓట్లును అభ్యర్థిస్తూ, ఓటర్లను ప్రసన్నం చేసుకోనే కార్యక్రమాలతో ముందుకెళితే మేరగ నాగార్జున విజయానికి అవకాశాలు ఉంటాయని నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. ప్రచార కార్యక్రమాలు కొనసాగించటానికి గత ఎన్నికలల్లో లాగా బూచేపల్లి కుటుంబం నాయకత్వంతో పార్టీ శ్రేణులు ముందుండి పనిచేసేవారు. కాని బూచేపల్లి కుటుంబం దర్శి నియోజవర్గంలో గత కొన్ని నెలల నుంచి దర్శిలోనే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ఉండటం వల్ల సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నారు. దీంతో పార్టీ శ్రేణులల్లో ఒకింత నిరుత్సాహం ఉంది. ఏ నాయకత్వం ముందుండి పార్టీని నడిపిస్తుందో అన్న సందేహం పార్టీ శ్రేణులల్లో నెలకొంది. దీనికి మేరుగ నాగార్జున ఏలాంటి వ్యూహంతో పార్టీ శ్రేణులను ఐక్యపరచి ముందుకు నడిపిస్తారో వేచిచూడాల్సి ఉంది....



# ప్రజాగళంకు భారీగా తరలివెల్లిన కార్యకర్తలు

- 500 వాహనాల్లో సభకు తరలివెళ్లిన కార్యకర్తలు
- పోలవరం క్రాస్ రోడ్డు వద్ద పశ్చిమ ప్రకాశం కార్యకర్తలు భోజన వసతి ఏర్పాటు చేసిన గోరంట్ల.
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన గోరంట్ల



దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలోని బొప్పిడి వద్ద జరిగిన ప్రజా గళం కు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. దర్శి నియోజకవర్గం నుండి సుమారు 30వేల మంది సభకు తరలి వెళ్లారు. గోరంట్ల రవికుమార్ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు 500వాహనాలు ఏర్పాటుచేశారు. కొన్ని గ్రామాలలో



స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని ప్రజాగళం సభకు తరలి వెళ్లారు. పశ్చిమ ప్రకాశంలోని దర్శితోపాటు మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు నుండి వచ్చే వారికి పోలవరం క్రాస్ రోడ్డు వద్ద భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా గోరంట్ల ఏర్పాట్లు చేశారు. దర్శిలో ప్రజా గళం ర్యాలీని టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, మున్సిపల్‌చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య జండాఊపి ప్రారంభించారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్ఠంగా అమలు చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎన్నికల సంసిద్ధత, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోగా ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ ఇప్పటికే తొలగించి ఉండాలని, అలాగే వివిధ పబ్లిక్ ఆస్తులైన బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన ప్రకటనలు, గోడపై రాతలు, పోస్టర్లు, కటౌట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సి-విజిల్ మానిటరింగ్, ఫిర్యాదుల సత్వర పరిష్కారం, వార్తాపత్రికలలోని ప్రధాన ఫిర్యాదులు, 24 గంటల్లో తీసుకున్న చర్యలు, ఫిర్యాదుల నిర్వహణ అప్లికేషన్, నివేదిక నిర్వహణ, వాటి స్థితి నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన రోజువారీ నివేదికలను ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగాం సురేష్ నోరు దగ్గర పెట్టుకో...

**ఇంకొసారి దళితుల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడితే ఊరుకోం**
**– కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ హెచ్చరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీ అభ్యర్థుల ప్రకటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పక్కన కూర్చొని బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ దళితులైన మేము ఘోరమైన వాసన వచ్చినా ముఖ్యమంత్రి కౌగిలించుకున్నాడని ముఖ్యమంత్రిని పొగిడే ప్రయత్నం సురేష్ చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తీవ్రంగా ఖండించారు. మేము దళితులమే రోజుకు మూడు సార్లు స్నానం చేస్తామని మరి నందిగామ సురేష్ ఆరు నెలలకు ఒకసారి చేస్తాడేమో మాకు తెలీదని శ్రీపతి సతీష్ ఎద్దేవా చేశారు. ఇంకొక్కసారి దళితులను మనోభావాలను తాకట్టుపెట్టేటట్లు ఇలాంటి మాటలు మాట్లాడితే మాలా మాదిగలు ఉమ్మడిగా బాపట్ల ఎంపీని బురదలో పొర్లిచ్చి కొర్లిచ్చి కొడతామని హెచ్చరించారు. దళితుల పట్ల అతి కిరాతకంగా వ్యవహరించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అనేక దారుణాలు దళితుల పట్ల హత్యలు మానభంగాలు ఎక్కువగా జరిగింది వైసిపి ప్రభుత్వం లోనేనని, ఈ సందర్భంగా సతీష్ తెలియజేశారు. ప్రజలలో కాంగ్రెస్ పట్ల తీవ్రమైన ఆదరణ కనపడుతుందని, దేశంలో రాహుల్ గాంధీని, రాష్ట్రంలో వైఎస్ షర్మిలారెడ్డిని ప్రధానిగా ముఖ్యమంత్రిగా చూద్దామని ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించబోతుందని సతీష్ జోష్యం చెప్పారు.

# ప్రజాగళం బహిరంగ సభకు వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు





అద్దంకి మేజర్ న్యూస్: చిలకలూరిపేట వద్ద ఆదివారం జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు అద్దంకి నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని వెళ్లడం జరిగింది. పట్టణంలోని నర్రా వారి పలెం తెలుగు యువత ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ ఎస్టీ కాలనీవాసులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన రెండు ట్రాక్టర్‌లు, రెండు ఆటోలు, ప్రవేట్ బస్సులలో సభకు భారీగా తరలి వెళ్లారు. అదేవిధంగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో 168 బూత్ నుంచి ఆ ప్రాంతంలోని తెదేపా కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. పట్టణంతో పాటు మండల పరిధిలోను ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలి వెళ్లారు.

# తర్లుపాడు వైసిపీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్ న్యూస్ మండల కేంద్రం అయిన తర్లుపాడు లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మార్కాపురం ఇంచార్జి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ కలిసి కట్టుగా అందరు జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత అందరు తీసుకోని చిన్న చిన్న మనస్పర్థలను సర్దుకొని పోతు పార్టీ గెలుపు కు కృషి చేయాలనీ,, వచ్చే ఎన్నికలలో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి వెన్నా ఇందిరా, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగుర్ వలి, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి,మండలం కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు,కోప్షన్ అక్బర్ వలి, సర్పంచ్ ల సంగం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, వైసిపీ నాయకులు కంది ప్రమీల రెడ్డి, మీర్జపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,సర్పంచ్ మీరయ్య, జెసిసి కన్వీనర్ రామాంజనేయ రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబోవు సాధారణ అసెంబ్లీ, లోక్ సభ - 2024 ఎన్నికల్లో భాగంగా ప్రకాశం జిల్లా స్వీప్ టీమ్ ఆధ్వర్యంలో కార్మిక శాఖ ప్రకాశం జిల్లా వారి సహకారంతో సిఎంఆర్ షాపింగ్ మాల్, ఒంగోలు నందు ఓటింగ్ గురించి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రతి ఒక్క ఓటరు నిరాశక్తతను వదలి ఉత్సాహంగా బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. సదరు కార్యక్రమంలో ఓటింగ్ ప్రాముఖ్యత, ఎథికల్ ఓటింగ్ గురించి, ఈసిఐ వారి మొబైల్ అప్లికేషన్స్ డౌన్లోడింగ్ జిల్లా ఎన్నికల అధికారి వారికి సంబందించిన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ గురించి తెలియజేసి వాటిని అందరు ఫాలో అయ్యేలా అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా స్వీప్ నోడల్ అధికారులు డాక్టర్ బి. రవి, వి.ఎస్ జ్యోతి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ కె. పవన్ కుమార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర్లు, సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ ఖాసీం రియాజ్, వారి సిబ్బంది పాల్గొన్నారు.